# గోనబుద్ధారెడ్డి కాలం క్రీ.శ. 1240

1. తెలుగులో వెలువడిన మొట్టమొదటి రామాయణం?

జ. రంగనాథ రామాయణం

2. రంగనాథ రామాయణం రచించిందెవరు?

జ. గోన బుద్ధారెడ్డి

3. గోన బుద్ధారెడ్డి ఎవరి(కోరిక మేరకు) పేర రంగనాథ రామాయణాన్ని రచించాడు?

జ. తండ్రి విఠల భూపతి కోరిక మేరకు

4. రంగనాథ రామాయణం ఏ ఛందస్సులో ఉంది?

జ. ద్విపద ఛందస్సులో

5. 'కవి కల్పతరువు', 'కవిలోక భోజుడు', 'రామాయణ మర్మజ్ఞుడు', అని ఎవరినంటారు?

జ. గోన బుద్ధారెడ్డి

6. గోన బుద్ధారెడ్డి రంగనాథ రామాయణాన్ని ఏ కాండ వరకు రాశాడు?

జ. యుద్ధకాండ వరకు

7. రంగనాథ రామాయణంలో ఉత్తర కాండను రాసిందెవరు?

జ. కాచ విభుడు, విఠల నాధుడు

8. తెలుగులో తొలి సోదర జంట కవులు?

జ. కాచ విభుడు, విఠలనాధుడు

9. గోన బుద్ధారెడ్డి కుమారులు?

జ. కాచ విభుడు, విఠల నాధుడు

10. సాహితీ పరంగా, గ్రంథ ప్రాశస్త్య పరంగా అత్యంత జనాదరణ పొందిన గ్రంథం?

జ. గోన బుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామాయణం

SAKSHI

# శివధనుర్భంగం

11. శివధనుర్భంగం పాత్య భాగం ఏ గ్రంథంలోనిది?

జ. రంగనాథ రామాయణం బాలకాండ లోనిది

12. దక్ష ప్రజాపతి యజ్ఞంలో చోటు దక్కనిదెవరికి?

జ. శివునికి

13. దేవతలు శివుని చాపాన్ని ఏ రాజుకిచ్చారు?

జ. దేవరాతుడు అనే రాజుకు

14. దేవరాతుడు సూర్యవంశం రాజైన 'నిమి'కి ఎన్నో కుమారుడు?

జ. ఆరో కుమారుడు

15. విశ్వామిత్రుడు రామలక్ష్మణులను యాగం పూర్తయిన తర్వాత ఏ నగరానికి తీసుకొని వెళ్లాడు?

జ. మిథిలా నగరానికి

16. కౌశికుడు అంటే ?

జ. విశ్వామిత్రుడు

17. "ఇది చాలా చులకన ఇది చాల ప్రాత" దేనిలోనిది? ఎవరన్నారు?

జ. శివదనుర్భంగంలో శివుని విలు గురించి శ్రీరాముడన్నాడు

18. 'నా ముద్దుకూతురునీ మహితాత్మునికిచ్చెద' ఎవరితో ఎవరన్నారు?

జ. విశ్వామిత్రునితో జనకుడు

## నానార్థాలు

19. 'దిక్కు' పదానికి నానార్థాలు?

జ. దిశ, శరణం, వైపు

20. 'గుణం' పదానికి నానార్థాలు?

జ. స్వభావం, అల్లెత్రాడు, దారం, వింటినారి

21. 'బిట్టు+ ఉల్కి' కలిపి రాయండి ?

జ. బిట్టుల్కి

22. 'చిచ్చువోలె' ఏ సంధి?

జ. గసడదవాదేశ సంధి

## పర్యాయ పదాలు

23. చిచ్చు

జ. అగ్ని, వహ్ని, జ్వలనుడు

24. ఉర్వీశుడు

జ. భూపాలుడు, రాజు, భూరమణుడు

25. సత్త్వం

జ. బలం, ధారుడ్యం, పరాక్రమం

SAKSHI